

మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మ్యాక్స్ క్యాబ్ సభ్యులు

## మంత్రి శ్రీన్ననకు మద్దతుగా నిలుస్తాం..

మహబూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 28 : మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని అందుకే ఆయనకు తమ సంపూర్ణ మద్దతునిస్తున్నాట్లు మహబూబ్‌నగర్ మ్యాక్స్ క్యాబ్ యూనియన్ సభ్యులు తెలిపారు. మంగళవారం న్యూటౌన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంత్రిని కలిసి తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం మ్యాక్స్ క్యాబ్ యూనియన్ సభ్యులు 50 మంది మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఇమ్రాన్, జావేద్ బేగ్ పాల్గొన్నారు.

### ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం..

జిల్లా కేంద్రంలో జరిగిన ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పదేళ్లల్లో మహబూబ్‌నగర్‌ను ఎంతో అభివృద్ధి చేశానని, భవిష్యత్తులోనూ మరింత అభివృద్ధి కొనసాగేందుకు అందరూ తమకు అండగా నిలబడాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

## ప్రజా సేవకుడు శ్రీనన్న



హన్వాడ : ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి కుటుంబ సభ్యులు

హన్వాడ, నవంబర్ 28 : నిరంతరం ప్రజల కోసం పని చేసే శ్రీనన్నను గెలిపించుకోవాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సతీమణి శారద అన్నారు. ఎన్నికలలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చేపట్టిన ర్యాలీలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సతీమణి శారద మాట్లాడుతూ గ్రామాల్లో చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మరో సారి శ్రీనివాస్‌గౌడ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ రేవతి, ఉపసర్పంచ్ గంగాపూరి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జోరుగా ఎన్నికల ప్రచారం



18వ వార్డు అరబ్ గల్లీలో ప్రచారం చేస్తున్న నాయకులు

మహబూబ్‌నగర్ టౌన్, నవంబర్ 28 : జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ ఆయా వార్డుల్లో చివరి రోజు బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగింది. మంగళవారం 39వార్డు సద్దల గుండులో ముడా డైరెక్టర్ సాయిలు, 18వ వార్డులోని అరబ్‌గల్లీలో ఇమ్రాన్, మహ్మద్‌ఇక్బాల్, వాహెద్‌తాజ్, హఫీజ్ ఇద్రీస్ ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరిగి మహబూబ్‌నగర్‌లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చేసిన అభివృద్ధిని వివరించి, మంత్రిని మరో సారి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆయా వార్డులో కౌన్సిలర్లు పటేల్‌ప్రవీణ్, కట్టార కిషన్‌రెడ్డి, అనంతరెడ్డి, నీరాజ, విఠల్‌రెడ్డి, వనజా, నరేందర్, యాదమ్మ, పుష్పావతి, కిశోర్, రష్మిత, శ్రీనివాసులు, షేక్‌ఉమర్, మునీర్, వార్డు నాయకులు ఇంటింటి తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు.

# మోసపూరిత మాటలు నమ్మొద్దు

- టికెట్లు అమ్ముకొన్న వారికి రాష్ట్రాన్ని అమ్మడం కష్టమేమీకాదు
- కాంగ్రెస్‌ను నమ్మితే తెలంగాణ ఆగమైతది
- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం
- జడ్చర్ల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి

జడ్చర్ల టౌన్, నవంబర్ 28 : కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలను నమ్మొద్దని, టికెట్లు అమ్ముకొన్న కాంగ్రెసోళ్లు అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని సైతం అమ్మేస్తారని జడ్చర్ల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం జడ్చర్లలో బీఆర్ఎస్ నాయకులు రోడ్‌షో నిర్వహించారు. జడ్చర్ల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్‌తో కలిసి రోడ్‌షో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో తెలంగాణ రాష్ట్రం అన్నిరంగాల్లో ముందుకెళ్తుందన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలందరూ సంతోషంగా జీవనం కొనసాగిస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు అధికారం కోసం గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసగించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. గ్యారెంటీ లేని కాంగ్రెస్ పార్టీని ఎవరూ నమ్మొద్దని, పొరపాటున కాంగ్రెస్ పార్టీ గెలిస్తే కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేస్తారని చెప్పారు. బీఆర్ఎస్ హయంలోనే అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతుందన్నారు. మన భవిష్యత్ కోసం ఆలోచించి ఓటు వేయాలని కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతున్నదన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలు నమ్మొద్దని సూచించారు. జాతీయ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కుంటుపడ్డాయన్నారు. టికెట్లు అమ్ముకొన్న కాంగ్రెస్ నాయకులకు పొరపాటున అధికారాన్ని కట్టబెడితే రాష్ట్రాన్ని అమ్ముకుంటారని ఆరోపించారు. డబ్బులతో టికెట్ తెచ్చుకున్న కాంగ్రెస్ నాయకుడిని గెలిపిస్తే జడ్చర్లను సైతం అమ్ముకుంటున్నారని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిత్యం ప్రజలు, జడ్చర్ల



జడ్చర్ల టౌన్ : రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

అభివృద్ధి కోసం పనిచేస్తున్న లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం నాయకుల రోడ్‌షోతో గులాబీ శ్రేణుల్లో మరింత జోష్ నింపింది. పట్టణంలోని అన్ని రహదారులు గులాబీమయంగా మారాయి. జై తెలంగాణ.. జై లక్ష్మారెడ్డి అంటూ నినాదాలు హోరెత్తాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి, సంగీత, నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మురళి, కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ముడా డైరెక్టర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### ముగిసిన ఎన్నికల ప్రచారం

జడ్చర్ల, నవంబర్ 28 : అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ప్రచారం మంగళవారంతో ముగిసింది. నెల రోజులుగా అన్ని పార్టీలు ఎవరికి వారు ఎన్నికల ప్రచారం జోరుగా సాగించాయి. మైకుల సౌండ్‌లు, డీజేల మోతతో పట్టణం, గ్రామాలు మార్మోగాయి. జడ్చర్ల నియోజకవర్గ ఎన్నికల సందర్భంగా మొత్తం 20మంది అభ్యర్థులు నామినేషన్ వేయగా ఒకరు నామినేషన్‌ను అధికారులు తిరస్కరించగా 19 మంది మిగిలారు. అందులో నాలుగురు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో 15మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన వారు పోటీ పడుతుండగా మిగతా వారు స్వతంత్రులుగా బరిలో ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జడ్చర్లలో భారీ బహిరంగ సభను నిర్వహించి పార్టీ శ్రేణుల్లో ఉత్తేజాన్ని నింపారు. తర్వాత జడ్చర్ల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తనదైనశైలిలో జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో, జడ్చర్ల మున్సిపాలిటీలో ప్రచారం నిర్వహించారు. చివరి రోజు మంగళవారం జడ్చర్ల నియోజకవర్గంలోని రాజాపూర్, నవాబ్‌పేట, జడ్చర్లలో రోడ్‌షో నిర్వహించారు. ఈ రోడ్‌షోలకు ప్రజలు, పార్టీ శ్రేణులు వేల సంఖ్యలో తరలివచ్చి బీఆర్ఎస్‌కే తమ మద్దతు అంటూ పలికారు. బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి ప్రజలను కోరారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Bandarpally Village కి చెందిన K.Ravi S/o Kotla Pedda Narsimulu, aged 46 years, Occ: Business, R/o H.No. 1-83, Bandarpally Village, Chinna Chinthakunta Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower,** K.Arun Kumar S/o K. Ravi, aged 21 years, Occ: Business, R/o H.No.1-83, Bandarpally Village, Chinna Chinthakunta Mandal, Mahabubnagar Dist., **Co-Applicant/ Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్థి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

**SCHEDULE OF THE PROPERTY:**

Residential house plot No.7 Part, in Sy.No.54/A, an extent of 183.33 Sq.Yards, situated within the limits of Bandarpalli Village, Chinna Chinthakunta Mandal, Mahabubnagar Dist. **Bounded by: East:** Plot No.6, **West:** Remaining part of plot No.7, **North:** 33ft Road, **South:** 100 Ft Road (Raichur - Mahabubnagar).

**K. CHANDRA MOULI,** B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

# శ్రీనివాస్‌గౌడ్‌ను గెలిపించుకుందాం

- ముస్లిం మతపెద్ద మౌలానా ఖాజా ఫైజొద్దీన్

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 28 : మహబూబ్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను మూడో సారి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని మౌలానా ఖాజాఫైజొద్దీన్ అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం పలు మతపెద్దలు, దర్గాల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్‌లోని జామియ నిజామియాకు చెందిన ఉల్మా, దర్గాల మతపెద్దల నిర్ణయం మేరకు తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి సంపూర్ణంగా మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మహబూబ్‌నగర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అలాంటి నాయకున్ని ముస్లింలు భారీ సంఖ్యలో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

సమావేశంలో మతపెద్దలు మౌలానా మొహసిన్‌పాషా ఖాద్రీ, జఫర్ షాఖాద్రీ, వారిస్ పాషా, ఖదీర్, ఇబ్రాహీం, బాబుమి, సైఫ్‌ఖాద్రీ, ఖాజాఖాన్, అజీజ్‌మదుమ్, ఇబ్రాహీం నక్షబంది పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపు ప్రక్రియను సవ్యంగా నిర్వహించాలి

పాలమూరు, నవంబర్ 28 : మహబూబ్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల లెక్కింపు ఉద్యోగులకు మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల కళాశాలలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా శిక్షణ నోడల్ అధికారి రవీందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి లెక్కింపు అధికారి ఎలక్షన్ షెడ్యూల్ ప్రకారం 3వ తేదీన నిర్వహించే ఓట్ల లెక్కింపులో ఎటువంటి పొరపాట్లు లేకుండా సవ్యంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎలక్షన్ కౌంటింగ్ సూపర్ వైజర్స్, అసిస్టెంట్ సూపర్ వైజర్స్, మైక్రో అబ్జర్వేర్స్, ట్రైనింగ్ ఇన్‌చార్జి శ్రీనివాస్, మాస్టర్ శిక్షకులు ప్రసన్నకుమార్, ప్రకాశ్, సురేశ్‌బాబు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించాలి

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, నవంబర్ 28 : శాసనసభ ఎన్నికలు స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేలా పోలీసు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకుడు సంజయ్‌కుమార్ మిశ్రా, ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ మైదానంలో ఎన్నికల విధులకు నియమించబడిన పోలీసు ఉద్యోగులకు ఏర్పాటు చేసిన మెఘా పోలీసు బ్రీఫింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎక్కడైనా ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరిగినట్లయితే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ముఖ్యమంగా పోలింగ్ రోజున పోలీసులు పూర్తి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, పోలింగ్‌కు ముందే పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉండాలని, 100 మీటర్ల లోపు పోలింగ్ స్టేషన్లో బయట పరిస్థితులను గమనిస్తూ ఉండాలని, 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పోలీసు పరిశీలకురాలు ఇళక్కియా కరుణాగరన్ మాట్లాడుతూ పోలీసులు నిష్పక్షపాతంగా విధులను నిర్వహించాలన్నారు. కలెక్టర్ రవినాయక్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా నిర్వర్తించాల్సిన విధులకు సంబంధించి స్పష్టంగా నియమాలను ఎన్నికల సంఘం జారీ చేసిందని, పోలీసులు ఓపికతో విధులు నిర్వర్తించాలని కోరారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

**PLOT FOR SALE**

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314453

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777794